20-01-2020

సోమవారం

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ తీర్మానం

రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని, చారిత్రక ఒప్పందాలను గౌరవిస్తూ... రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పరిపాలన-అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా, వివిధ అనుభవజ్ఞుల కమిటీల సూచలను పరిశీలించి రాజధాని విధులను మూడు ప్రాంతాలకు విస్తరించటానికి నిర్ణయించడమైనది. ఈ నిర్ణయానికి అనుగుణంగా...

విశాఖపట్నం ప్రాంతంలో కార్యానిర్వాహక వ్యవస్థ కార్యాలయాలను,
అమరావతి ప్రాంతంలో శాసనవ్యవస్థ కార్యాలయాలను,
కర్నూలు ప్రాంతంలో న్యాయవ్యవస్థ కార్యాలయాలను ఏర్పాటు చేయటానికి తీర్మానించడమైనది.